
ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
04-11-2024
సోమవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 59 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి




## నకిలీ టోల్ ప్లాజాలపై కేంద్రం ఫోకస్..
# దేశవ్యాప్తంగా సర్వేకు ఆదేశం

నకిలీ టోల్ ప్లాజాలపై కేంద్రం దృష్టి పెట్టింది. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు అధికారులను సిద్ధం చేస్తోంది. పార్లమెంటరీ కమిటీ సిఫార్సు మేరకు దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై నకిలీ టోల్ ప్లాజాలను గుర్తించేందుకు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రోడ్డు ప్రయాణికుల జేబులను కొడుతున్న నకిలీ టోల్ ప్లాజాలను మూసివేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే ఈ సర్వే ఉద్దేశం. ఈ మేరకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేషనల్ హైవేస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ 2024 అక్టోబర్ 10న ఉత్తర్వులు జారీ చేసింది.

2 లో

## శ్రీశైలానికి మహర్దశ
### ఈ నెల 9న సీఎం చంద్రబాబు శ్రీశైలం పర్యటన
### సీ ప్లేన్ సర్వీస్ లాంచ్



జయభేరి, విజయవాడ:

సీఎం చంద్రబాబు శ్రీశైలం పర్యటన నేపథ్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఇప్పటికే సిఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నూతనంగా చేపట్టనున్న(సీప్లేన్) నీటి విమానం లాంచ్ లో భాగంగా సీఎం చంద్రబాబు విజయవాడ నుండి నల్గొండ ప్రాంతంలోని ఎస్.ఎల్.బి.సి వద్దకు చేరుకొని అక్కడి నుండి నీటి విమానంలో ప్రయాణించి శ్రీశైలం పాతాళగంగకు వద్ద ల్యాండ్ అవనున్నట్లు జిల్లా అధికారుల ద్వారా సమాచారం తెలుస్తోంది. నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 9న ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. శ్రీశైలం

...మిగతాది 2 లో



# తెలంగాణలో త్వరలో నూతన ఎనర్జీ పాలసీ


■ సంకేతాలు ఇచ్చిన డిప్యూటీ సీఎం

**యాదాద్రి పవర్ ప్లాంట్ కు రామగుండం నుండి సరఫరా అయ్యే బొగ్గు గూడ్స్ వ్యాగిన్ కు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు.**

త్వరలో నూతన ఎనర్జీ పాలసీని తీసుకువచ్చేందుకు తెలంగాణ సర్కారు సన్నాహాలు చేస్తోంది. నూతన ఎనర్జీ పాలసీతో అన్ని వర్గాలకు ఉపయుక్తంగా ఉండేలా రూపకల్పన జరుగుతోంది. ఇందుకోసం విద్యుత్ రంగంలో నిష్ణాతులు మేధావులు ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈమేరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో 35 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన వైటీపీఎస్ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలు సందర్శించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ కు రామగుండం నుండి సరఫరా అయ్యే బొగ్గు గూడ్స్ వ్యాగిన్ కు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు. ప్లాంట్ ను సందర్శించిన

...మిగతాది 2 లో


## శ్రీనగర్‌లో మరోసారి
# ఉగ్ర పంజా
### సండే బజార్‌లో గ్రెనేడ్ దాడికి పాల్పడ్డ టెర్రరిస్టులు



గత 48 గంటల్లో కాశ్మీర్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్ముకశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో ఉగ్రవాదులు మళ్లీ పంజా విసిరారు.. టూరిజం శాఖ కార్యాలయం ఉన్న ప్రాంతంలో టెర్రరిస్టులు గ్రెనేడ్ దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బిజీగా ఉండే సండే మార్కెట్‌ను టెర్రరిస్టులు టార్గెట్ చేశారు. గాయపడ్డ వాళ్లను వెంటనే ఆస్పత్రికి తరలించారు అధికారులు.

2 లో

## కార్మికులకు కేంద్ర ప్రభుత్వం పెన్షన్



జయభేరి, న్యూ డిల్లీ, నవంబర్ 3:

భారత ప్రభుత్వం ఈ పీఎం శ్రామ్ యోగి మంధన్ పెన్షన్ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు తమ నగరంలోని ఏదైనా సమీపంలోని పబ్లిక్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లవచ్చు. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. దేశంలోని కోట్లాది మంది ప్రజలు

...మిగతాది 2 లో




2 లో

## తెలంగాణలో మరో ఎన్నికల సమరం..
# త్వరలోనే పంచాయతీ ఎన్నికలు

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో త్వరలో మరో ఎన్నికలు జరగబోతున్నాయి. అవే సర్పంచ్ ఎన్నికలు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్‌డేట్ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన మంత్రి పొంగులేటి సంక్రాంతి నాటికి గ్రామాలకు కొత్త సర్పంచ్ లు వస్తారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ డిసెంబర్ నెలలోనే సర్పంచ్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వచ్చే సంక్రాంతి నాటికి గ్రామాలకు కొత్త సర్పంచ్ లు వస్తారని మీడియా చిట్ చాట్ లో వెల్లడించారు.. తెలంగాణలో ఈ ఏడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దీంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫర్లను నియమించింది. దీంతో వారి ఆధ్వర్యంలోనే పల్లెల పాలన కొనసాగుతోంది. అయితే.. సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన కొన్ని రోజులకే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. గత రిజర్వేషన్లనే కొనసాగించాలని నిర్ణయించింది. అయితే.. ఎన్నికలు ఆలస్యం అయి స్థానిక సంస్థలకు పాలకవర్గాలు

...మిగతాది 2 లో



2 లో

## ఓ కన్నతల్లి ఆవేదన..!
### అయ్యా.. నా కొడుకుని ఆదుకోండి...

## అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్
### ఏపీలో రూ.1.4 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

▶▶ మొదటిపేజీ తరువాయి

## దేశవ్యాప్తంగా సర్వేకు ఆదేశం

దేశంలోని చాలా ప్రాంతాల్లో కొందరు నకిలీ టోల్ ప్లాజాలను సృష్టించి సాధారణ ప్రజల నుంచి టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఆ శాఖకు చెందిన రీజనల్ ఆఫీసర్ (ఆర్వో), ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) ఆయా ప్రాంతాల్లో ముమ్మరంగా సర్వే నిర్వహించి ఇలాంటి నకిలీ టోల్ ప్లాజాలను మూసివేయాలి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పోలీసుల సాయం తీసుకోవాలి. నకిలీ టోల్ ప్లాజాల ద్వారా సాధారణ ప్రజలు మోసపోతున్నారని, ఇది ఆదాయ నష్టాన్ని కూడా కలిగిస్తోందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దేశంలో నడుస్తున్న నకిలీ టోల్ ప్లాజాల గురించి టూరిజం అండ్ ట్రాన్స్ పోర్ట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చింది. గుజరాత్‌లో నకిలీ టోల్ ప్లాజా నిర్మాణం, రోడ్డు ప్రయాణికుల నుంచి టోల్ ట్యాక్స్ వసూలు చేయడం గురించి కమిటీ ప్రస్తావించింది. అంతేకాకుండా రోడ్డు ప్రయాణికుల నుంచి నిర్ణీత రేటు కంటే ఎక్కువ టోల్ వసూలు చేసే టోల్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సిఫార్సు చేసింది. గుజరాత్‌లోని మోర్బి జిల్లాలోని 8ఏ నంబరు జాతీయ రహదారిపై నకిలీ టోల్ ప్లాజా నిర్మించి ఏడాదిన్నరగా టోల్ ట్యాక్స్ వసూలు చేశారు. ఈ కాలంలో సాధారణ రోడ్డు ప్రయాణికుల నుంచి టోల్ ట్యాక్స్ కింద రూ.75 కోట్లు దండుకున్నారు. దీనిపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపారు. కాంట్రాక్టు గడువు ముగిసినప్పటికీ దాదాపు 900 కిలోమీటర్ల పొడవైన వడోదరముంబై జాతీయ రహదారిపై భరూచ్ సెక్షన్లోని టోల్ ప్లాజా, భరూచ్‌సూరత్ సెక్షన్లో కాంట్రాక్ట్ గడువు ముగిసినప్పటికీ 100 టోల్ టాక్స్ వసూలు చేస్తున్నారు. అయితే హైవే మరమ్మత్తు, నిర్వహణ పేరుతో అటువంటి ప్లాజాలపై 40 పన్ను మాత్రమే వసూలు చేయాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి. ఆ శాఖ అధికారుల అండదండలతోనే ఇదంతా జరుగుతోందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

## శ్రీనగర్‌లో మరోసారి ఉగ్ర పంజా

జమ్మూకశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో గ్రెనేడ్ పేలుడు సంభవించింది. ఈ పేలుడులో 12మంది గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. పేలుడు తర్వాత, లాల్ చౌక్ సమీపంలో భయాందోళనలు నెలకున్నాయి. లాల్ చౌక్ ప్రాంతం చాలా రద్దీగా ఉండే ప్రాంతం.. ఆదివారం ఇక్కడ మార్కెట్ జరుగుతుంది. ఆ సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో జనం ఉలిక్కిపడ్డారు. అయితే ఇది ఎలాంటి పేలుడు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇది రహస్యమైన పేలుడు అని జమ్మూ కాశ్మీర్ పోలీసు ఐజి తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఉగ్రవాదుల పేలుడుపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేలుడులో గాయపడిన వారందరినీ వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పేలుడు జరిగిన ప్రాంతాన్ని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గాయపడిన వారి సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. శ్రీనగర్‌లోని ఖన్యార్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య శనివారం(నవంబర్ 2) ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు లష్కర్ కమాండర్ ఉస్మాన్‌ను హతమార్చాయి. ఉస్మాన్ లష్కర్ కమాండర్ సజాద్ గుల్ కుడి భుజంగా ఉన్నాడు. ఉస్మాన్ కోడ్ పేరు "ఛోటా వాలిద్". అతను కశ్మీర్‌లోని లష్కరే తోయిబా అత్యంత సీనియర్ కమాండర్‌గా పనిచేస్తున్నాడు. ఉస్మాన్ మృతదేహంతో పాటు పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రి కూడా లభ్యమైంది. ఇదిలావుంటే, గత 48 గంటల్లో కాశ్మీర్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఎన్‌కౌంటర్లు శ్రీనగర్, బందిపోరా , అనంతనాగ్ ప్రాంతాల్లో జరిగాయి. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు నిరంతర ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. ఉగ్రవాదులు ప్రతిరోజు ఇక్కడ చొరబడేందుకు ప్రయత్నిస్తూ ఉగ్రదాడులకు పాల్పడేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. దీన్ని ఎదుర్కొనేందుకు భద్రతా బలగాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి.

## నూతన ఎనర్జీ పాలసీ

మంత్రులు పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ ఆయిల్ సింక్రనైజేషన్ ను మంత్రులు ప్రారంభించారు. ఇప్పటికే రెండవ యూనిట్‌ను సెప్టెంబర్ 11న సింక్రనైజేషన్‌ను ప్రారంభించారు. త్వరలో ఎనర్జీ పాలసీని తీసుకు రానున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నూతన పాలసీపై అసెంబ్లీలో చర్చిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఈ నూతన పాలసీని తీసుకువస్తున్నట్లు భట్టి వెల్లడించారు. 203435 నాటికి రాష్ట్రంలో 31,809 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌కు అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దీనికి అనుగుణంగా విద్యుత్ ఉత్పాదకతను పెంచుతామని చెప్పారు. రాష్ట్ర అవసరాలకు కొరత లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తికి సంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని భట్టి తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ద్వారా 2025 మార్చి నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని అన్నారు.

## శ్రీశైలానికి మహర్దశ

పాతాళగంగలోని కృష్ణానది , బెజవాడ ప్రకాశం బ్యారేజీ ల్యాండింగ్ పాయింట్లుగా సీ ప్లేన్ సర్వీసును లాంఛనంగా ప్రారంభించనున్నారు. దీంతో శ్రీశైలం ప్రాజెక్టుకు ఆ పరిధిలో ఉన్న స్థలాలకు మహర్దశ పట్టనుంది. ఈ ప్లేన్ సర్వీస్ కోసం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కృషి చేశారు. సీఎం చంద్రబాబు సందర్శించనున్న ప్రాంతాలలోని రోప్ వే, బోట్ తదితర ప్రాంతాలను సంబంధిత అధికారులను ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ రాజకుమారి. పాతాళగంగ చేరుకొని సీప్లేన్ వచ్చే ప్రాంతాన్ని బోట్ లో ప్రయాణించి జిల్లా కలెక్టర్ రాజకుమారి పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాటు త్వరగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు శ్రీశైలం మలన్న క్షేత్రంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టుగా శ్రీశైలాన్ని తిరుమల తరహాలో ఆధ్యాత్మికంగాను అటు పర్యాటకంగాను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఈ (సీప్లేన్) నీటి విమానం పర్యాటకంగా అభివృద్ధికి ఎంతగానో దోహదం చేసేందుకు ముందడుగుగా చెప్పవచ్చు. ఇప్పటికే సీప్లేన్ ఏర్పాటుకు కృష్ణా నదిపై అనువైన ప్రాంతాల కోసం ఏరోడ్రోమ్ ఎయిర్ పోర్ట్ అధికారులు, నీటిపారుదల, పర్యాటక, అటవీశాఖ అధికారులు కలిసి పరిశీలించారు.

## త్వరలోనే పంచాయతీ ఎన్నికలు

లేకపోతే.. కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వం భావించింది. అయితే.. పాత రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు నష్టపోతారని ఆయా సంఘాల నేతలు ఆందోళనలు చేపట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కులగణన నిర్వహించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వం నిర్ణయం మార్చుకుంది. కులగణన తర్వాతనే పంచాయతీ ఎన్నికలకు వెళ్తామని ప్రకటించింది. ఈ మేరకు ఈ నెల 6 నుంచి కులగణను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ కులగణన నవంబర్ 30తో ముగియనుంది. ఆ రిపోర్ట్ ఆధారంగా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసి స్థానిక ఎన్నికలను నిర్వహించనుంది రేవంత్ రెడ్డి సర్కార్. సర్పంచ్ ఎన్నికలకు ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ.. భారీ సంఖ్యలో తన అనుకూల వ్యక్తులను గెలిపించుకునే వ్యూహంలో ఉంది.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**అవనిగడ్డ :**

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. చల్లపల్లి మండలంలక్ష్మీపురం మంగళాపురం వెళ్లే బైపాస్ రోడ్ లో లారీ బైకు ఢి ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి చల్లపల్లి మండలం చిన్న యాదరగ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

# అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్

# ఏపీలో రూ.1.4 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

**ఏపీలో భారీ పెట్టుబడికి ఉక్కు దిగ్గజాలు ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ముందుకొచ్చాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో భారీ స్టీల్ ప్లాంట్ నిర్మించనున్నాయి.**




ఏపీలో భారీ పెట్టుబడికి రంగం సిద్ధమైంది. ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ ఏఎమ్/ఎన్ఎస్ ఇండియా ఏపీలోని అనకాపల్లి జిల్లాలో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్ట్‌ను స్థాపించడానికి రెడీ అయ్యాయి. పెట్టుబడుల వేటలో కూటమి సర్కార్, మంత్రి నారా లోకేశ్ ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఏపీ పెట్టుబడులకు స్వర్గధామమని పదే పదే చెబుతున్న సీఎం చంద్రబాబు... ఆ దిశగా కంపెనీలను ఆకర్షించే పనిపడ్డారు. ఇటీవల అమెరికా పర్యటించిన ఐటీ మంత్రి నారా లోకేశ్...ప్రపంచంలోనే టాప్ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యి పెట్టుబడులను ఆహ్వానించారు.

**దేశంలోనే అతి పెద్ద పెట్టుబడి రూ.లక్షా 40 వేల కోట్ల ప్రాజెక్టు ఏపీకి రాబోతున్నట్లు తెలుస్తోంది. ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ AM/NS ఇండియా అనకాపల్లిలో భారీ స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిసింది. అనకాపల్లి జిల్లాలో రూ. 1.4 లక్షల కోట్లతో 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ భావిస్తున్నాయి. మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ సీఈవో ఆదిత్య మిట్టల్ జూమ్ కాల్ మీటింగ్ లో స్టీల్ ప్రాజెక్ట్ పై చర్చించారు.**

**రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడి**

ఏపీ కూటమి సర్కార్ ప్రయత్నాలు ఫలించి పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో దేశంలోనే అతి పెద్ద పెట్టుబడి రూ.లక్షా 40 వేల కోట్ల ప్రాజెక్టు ఏపీకి రాబోతున్నట్లు తెలుస్తోంది. ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జాయింట్ వెంచర్ AM/NS ఇండియా అనకాపల్లిలో భారీ స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిసింది. అనకాపల్లి జిల్లాలో రూ.1.4 లక్షల కోట్లతో 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ భావిస్తున్నాయి. మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ సీఈవో ఆదిత్య మిట్టల్ జూమ్ కాల్ మీటింగ్ లో స్టీల్ ప్రాజెక్ట్ పై చర్చించారు. ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఏపీలోని నక్కపల్లిలో రూ.1.4 లక్షల కోట్లతో స్టీల్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసేందుకు వీరి మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఉక్కు దిగ్గజాల అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ పెట్టుబడులలో ఇది ఒకటి. ఈ ప్లాంట్ గుజరాత్‌లోని హజీరా ప్లాంట్ కంటే పెద్దదిగా తెలుస్తోంది.

**రెండు దశల్లో పెట్టుబడి**

ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో రూ.80 వేల కోట్ల పెట్టుబడితో ఏడాదికి 7.3 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో బ్లాస్ట్ ఫర్నేస్ స్టీల్ ప్లాంట్‌ను నక్కపల్లిలో ఏర్పాటు చేస్తారు. తొలి దశ కోసం ఈ కంపెనీ 2,600 ఎకరాల భూమిని కోరినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులో భాగంగా రెండో దశలో రూ. 60 వేల కోట్ల పెట్టుబడితో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు ఉత్పత్తిని పెంచనున్నారు. ఇందులో అదనంగా 2,000 ఎకరాల భూమిని ఈ సంస్థ కోరుతుంది. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ పక్కన దాదాపు 1,800 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. ఈ భూమిని పరిశీలించాలని ప్రభుత్వ వర్గాలు కంపెనీ ప్రతినిధులకు సూచించినట్లు సమాచారం.

**85 వేల మందికి ఉపాధి**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్రతినిధులు ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. ఈ చర్చలు కొలిక్కి వస్తే 2029 నాటికి స్టీల్ ప్లాంట్ లో ఉత్పత్తి ప్రారంభించడానికి కంపెనీలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం మాత్రం ముందుగా ఉత్పత్తి మొదలుపెట్టాలని కోరుతుంది. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా 25 వేల మందికి, పరోక్షంగా 60 వేల మందికి ఉపాధి దొరుకుతుంది. ఒడిశా, ఛత్తీస్‌గడ్ నుంచి ముడి ఖనిజాన్ని పైపు లైన్ల ద్వారా ఇక్కడకు తీసుకొచ్చి స్టీల్ ఉత్పత్తి చేసే అవకాశముందని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

## కార్మికులకు కేంద్ర ప్రభుత్వం పెన్షన్

ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్నారు. వివిధ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పథకాలను తీసుకువస్తుంది. ఈ పథకాలు చాలా వరకు పేద ప్రజల కోసమే. దేశంలో పెద్ద సంఖ్యలో కార్మికులు ఉన్నారు. వారి అవసరాలను తీర్చుకోవడానికి రోజువారీ కూలీగా పని చేస్తున్నవారు చాలా మంది ఉన్నారు. చాలా మంది చాలా చిన్న ఉద్యోగాలు చేస్తారు. ఈ కూలీల ఆదాయం స్థిరంగా ఉండదు. అలాగే వారికి ఎలాంటి పెన్షన్ కూడా అందదు. అలాంటి కూలీల కోసం ప్రభుత్వం కొత్త పథకాన్ని కూడా ప్రారంభించింది. దీని కింద ప్రభుత్వం కార్మికులకు పెన్షన్ ఏర్పాటు చేస్తుంది. ఈ స్కీమ్ కోసం కార్మికులు ఎలా దరఖాస్తు చేసుకోవచ్చో చూద్దాం.

**కార్మికులకు ప్రతి నెలా పింఛన్:**

భారత ప్రభుత్వం ముఖ్యంగా దేశంలోని పేద వర్గాల కోసం అనేక పథకాలను అమలు చేస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి శ్రమ యోగి మంధన్ యోజనను ప్రారంభించింది. ప్రభుత్వం 2019లో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద భారత ప్రభుత్వం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు 3000 రూపాయల పెన్షన్‌ను అందిస్తుంది. ప్రభుత్వం 18 నుంచి 40 ఏళ్లలోపు కార్మికులకు 60 ఏళ్ల తర్వాత పెన్షన్ ఇవ్వడం ప్రారంభిస్తుంది. ఈ పథకంలో కనీసం 20 సంవత్సరాల పాటు కొత్త మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకానికి కూలీలు ఎంతగానో సహకరిస్తారో ప్రభుత్వం కూడా అంతే సహకారం అందజేస్తుంది.

**పథకం కోసం ఎక్కడ దరఖాస్తు చేయాలి?**

భారత ప్రభుత్వం ఈ పీఎం శ్రామ్ యోగి మంధన్ పెన్షన్ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు తమ నగరంలోని ఏదైనా సమీపంలోని పబ్లిక్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లవచ్చు. ఆపరేటర్ తన ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ సమాచారాన్ని అందించాలి. పథకాన్ని పొందేందుకు మీ మొబైల్ నంబర్‌ను మీ బ్యాంక్ ఖాతాతో లింక్ చేయాలి. దీని కోసం మీరు ప్రీమియం మొదటి విడత నగదు రూపంలో చెల్లించాలి. మీరు చెక్కు లేదా నగదు ద్వారా డిపాజిట్ చేయవచ్చు. దీని తర్వాత ప్రీమియం మొత్తం మీ ఖాతా నుండి ఆటోమేటిక్‌గా డెబిట్ చేయబడుతుంది. మీకు 60 వచ్చిన తర్వాత ప్రభుత్వం నుంచి పెన్షన్ అందుతుంది.



## ఓ కన్నతల్లి ఆవేదన..!

### అయ్యా.. నా కొడుకుని ఆదుకోండి...

- **ఆపన్న హస్తం కోసం ఆ తల్లి ఎదురుచూపులు..**
- **11 ఏళ్ల బాబు జస్వంత్ హార్ట్ ప్లాంటేషన్ కోసం అగచాట్లు...**
- **తెలంగాణ ముఖ్యమంత్రి ఆదుకోవాలని అభ్యర్థన..**

కన్న కొడుకు కళ్ళముందే కనుమూస్తాడు అంటే ఆ తల్లి కడుపు కోత ఎంత ఉంటుందో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవచ్చు.. 11 ఏళ్ల జస్వంత్ చిన్ననాటి నుండి గుండెలో గదులు ఏర్పడినందున అతడికి హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ అవసరమైంది... ఇది జరగాలంటే కచ్చితంగా లక్షలకు లక్షలు వైద్య ఖర్చులు భరించాల్సిందే..
కానీ జస్వంత్ కు తండ్రి లేదు.
తల్లి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తోంది.. అయితే జస్వంత్ కు చిన్నతనంలోనే హార్ట్ బైపాస్ సర్జరీ జరిగింది. కానీ ఇప్పుడు జస్వంత్ కు హార్ట్ ట్రాన్సిషన్ ఆపరేషన్ చేయాలని దీనికి సుమారు 70 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని తల్లి రోదనతో మీడియాను వేడుకొంది.. దాతలు ఎవరైనా దయవుంచి మా బాబు చిరాయివుగా ఉండడానికి సహాయం చేయాలని కన్నీటి పర్యంతం అవుతుంది. లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి వైద్యం చేసే ఆర్థిక స్తోమత తనకు లేదని దయచేసి నా కొడుకును రక్షించమని కనపడిన ప్రతి ఒక్కరిని అడుగుతూ కన్నతల్లి పడే యాతన అంతా ఇంత కాదు మాటల్లో వర్ణించలేము. దయదలచి తెలంగాణ ప్రభుత్వం పెద్దలు సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దయదలచి బాబును రక్షించాలని వేడుకుంటుంది. ముఖ్యంగా ఇది డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నియోజకవర్గం వస్తుంది కాబట్టి సారే మాకు సహాయం చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎర్రపాలెం మండలం పరిధిలో బంజారా గ్రామానికి చెందిన గుగులోత్ జస్వంత్ ఆపరేషన్ చేయకపోతే బతకడని కన్నతల్లి రోదనతో చెబుతుంటే ప్రతి ఒక్కరి గుండె చమగిల్లుతుంది.. తెలంగాణ ప్రభుత్వం కచ్చితంగా వీరికి సహాయం చేయాలని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే స్థానికులు ఎంతో కొంత దాతృత్వ హృదయంతో సహాయం చేసిన లక్షల ఖర్చులతో కూడుకున్నది కాబట్టి ప్రభుత్వమే దీనికి సహాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దీనిపై స్పందించి బాలుడికి తగిన చికిత్సను అందించాలని పలువురు ఉపముఖ్యమంత్రిని కోరుతున్నారు.... సమాజంలో ఆర్థిక సహాయం చేయాలని దయతలిచినవారు 7386310224 ఈ నెంబర్ కి ఆర్థిక సహాయం చేయగలరని కన్నతల్లి వేడుకుంటుంది.



## కులగణన ద్వారా బలహీన వర్గాల అభివృద్ధి

**జయభేరి, వికారాబాద్:**

వికారాబాద్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్యభారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బీసీ కుల గణన & సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పార్టీ విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి, తాండూర్, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ తరువాత దేశంలోనే తొలిసారిగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న కులగణన అణగారిన, వెనుకబడ్డ వర్గాల అభివృద్ధికి, రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం అందించేందుకు దోహదపడుతుందని మహేందర్ రెడ్డి అన్నారు. గతంలో ఎన్టీ రామారావు కాలంలో బీసీలు, బలహీన వర్గాలకు సముచితమైన స్థానం అందించి వారి గౌరవాన్ని పెంపొందించారని అన్నారు.

# భూగర్భ డ్రైనేజీలు పూర్తిగా కొత్తగా ఏర్పాటు

జయభేరి, ఉప్పల్ :



న్యూ అంబేద్కర్ నగర్లో ఇప్పటివరకు భూగర్భ డ్రైనేజీలు పూర్తిగా కొత్తవి ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మంచినీటి సమస్యలు పరిష్కరించడానికి కొత్త పైప్ లైన్లు వేయడం జరిగింది అలాగే దాదాపు అన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన రెండు వీధుల్లో సిమెంట్ రోడ్డు పనులు చాలాకాలంగా పెండింగ్లో ఉన్నాయి. పెండింగ్ రోడ్లను సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సిమెంటు రోడ్లు నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో BRS నాయకులు సాయిజెన్ శేఖర్, మిట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, బుచ్చన్నగౌడ్, రామకృష్ణ, అశోక్, గణేష్, మంగోల్ శివ, రామచందర్, మారయ్య, పాండు నాయక్, రాజేష్, శివ, రవి, మహేష్, అశోక్, ఆశన్న దానం వినయ్, హరిప్రసాద్, కాలనీవాసులు అంజి, షర్ఫుద్దీన్, సాయి, పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ మోకాళ్లతో యాత్ర చేసినా ప్రజలు నమ్మరు

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 3:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు ఘాటుగా స్పందిస్తున్నారు. ముందుగా కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే పాదయాత్ర కాదు కేటీఆర్ మోకాళ్లతో యాత్ర చేసినా ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి కనుక దమ్ముంటే ఆరు గ్యారంటీల అమలుపై మాట్లాడుతూ పాదయాత్ర చేస్తారా అని సవాల్ విసిరారు. మాజీ మంత్రి కేటీఆర్ పై మెదక్ ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు వేశారు. 'కేటీఆర్ రాజకీయాలు వదిలేయాలని ఉందన్నాడు. రాజకీయాలు చేయాలని ఎవరూ అడగలేదు. బంద్ చెయ్యి ఎవరు వద్దు అనలేదు. అలాగే అమెరికా వెళ్లి బాత్రూంలు కడుక్కో. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లు కేటీఆర్ కు ప్రజలను కలిసే సమయం దొరకలేదు. ఎన్నికల్లో ఓడిన తరువాత మీ నాన్న కేసీఆర్ 10 నెలలుగా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లోనే ఉన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు ఏమైనా నష్టం జరిగిందా? అని రఘునందన్ రావు ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికా నుంచి వచ్చింది డబ్బుల కోసం, అధికారం కోసం, ఫామ్ హౌస్ కోసం.. అంతేగానీ ప్రజల కోసం కాదన్నారు. మీకు కాంగ్రెస్ 10 నెలల పాలనే విసుగొస్తే పదేళ్లు రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎలా భరించారంటూ సెటైర్లు వేశారు. కేటీఆర్ పాదయాత్ర కాదు కదా, మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కేటీఆర్ కు తన నాన్న, చెల్లె, బావతో పాటు ఎవరిపై నమ్మకం లేదు. ఫామ్ హౌస్ కేసులో పాలు... నీళ్లు తేలాలంటే సీసీ ఫుటేజ్ బయట పెట్టాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆడవాళ్లు తాగుతారని కోరుట్ల ఎమ్మెల్యే అంటున్నాడు.. తెలంగాణలో ఎక్కడైనా ఆడవాళ్లు తాగుతారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కీలక నేత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దీపావళికి బాంబులు పేల్చుతామన్న వ్యాఖ్యలపై సైతం సెటైర్లు వేశారు. ఈ దీపావళికి మార్కెట్లలో కొన్న బాంబులు, బజార్లలో మాత్రం పేలాయి కానీ పొంగులేటి చెప్పిన బాంబులు పేలలేదన్నారు. మూసీ పునరుజ్జీవంపైన సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తా అంటున్నాడు. ఇప్పుడేమో కేటీఆర్ కూడా పాదయాత్ర చేస్తాడట. మీ ఇద్దరూ చేయాల్సింది పాదయాత్ర కాదు. మోకాళ్ల యాత్ర.'' అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ 2 పార్టీలు ఒక్కటేనని 'ఇద్దరూ కలిసి అటు నుండి ఒకరు ఇటు నుండి.. ఇంకొకరు పాదయాత్ర చేసుకోండి. ఆ తరువాత బహిరంగ సభ పెట్టి రాహుల్ గాంధీ, కేసీఆర్ లను ముఖ్య అతిథులుగా పిలుచుకోండి.''అంటూ బండి సంజయ్ ఎద్దేవా చేశారు. మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల్లో బండి సంజయ్ కార్యకర్తలు, స్థానిక బీజేపీలో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి చేతనైతే.. మూసీపై పాదయాత్ర చేస్తానంటున్న రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలపై పాదయాత్ర చేయాలని ఛాలెంజ్ విసిరారు. 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు పాదయాత్రలో చెప్పుకోవాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో తాను పాదయాత్ర చేస్తే తనపై దాడి చేసింది ఆ పార్టీ గూండాలు కదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. రైతుల సమస్యలపై, నిరుద్యోగుల సమస్యలపై ఏనాడూ స్పందించలే.. ఏ ముఖం పెట్టుకుని పాదయాత్ర చేస్తారు? దేనికోసం చేస్తారని నిలదీశారు. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్న కేసీఆర్ తన ఫాంహౌజ్ కే పరిమితమైండు. కుటుంబానికి ఆపదొస్తే తప్ప నోరువిప్పని నేత మనకు అవసరమా అన్నారు.

## ప్రజారక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రజారక్షణకు భద్రతకు గ్రామస్తుల సహకారానికి సీఐ వెంకటయ్య కితాబు...
- గ్రామస్తుల సహకారం సీసీ కెమెరాల ఏర్పాటు సులభం...

జయభేరి, కీసర, నవంబర్ 3 :




కీసర గ్రామానికి చెందిన నూకలగూడెం సత్తి రెడ్డి, నూకలగూడెం చిన్నప్ రెడ్డి కీసర గ్రామంలో 95 సీసీ కెమెరాల ఏర్పాటు నిమిత్తంకు (శ్రీ సాయి రామ్ పౌల్ట్రీ ఇండస్ట్రీస్ మరియు ఎస్ ఎల్ పి ఇన్ఫ్రా డెవలపర్స్) రూ.75 వేల రూపాయలు చెక్కును ఆదివారం కీసర పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటయ్య మాట్లాడుతూ... కీసర మండలంలోని ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.
గ్రామంలో కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు ముందుకొచ్చి విరాళాలు అందించడం శుభపరిణామమన్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో, చౌరస్తాలు, రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా ఉంటాయని ఆ యన పేర్కొన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా మరి కొంత మంది యొక్క సహకారం అవసరం ఉన్నందున తమ వంతు సహాయము గా దాతలు ముందుకు రాగలరని కోరారు.

## నిర్మాణానికి నోచుకుని రైల్వే వంతెన

జయభేరి, ఘట్కేసర్ :




ఘట్కేసర్ మున్సిపాలిటీలో రైల్వే వంతెన నిర్మాణ కార్యాచరణ JAC తలపెట్టిన ర్యాలీని విజయవంతం చేసిన జేఏసీ నాయకులకు. అఖిలపక్ష నాయకులకు ధన్యవాదములు తెలియజేసిన జెఏసి చైర్మన్ మారం లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత 17 సంవత్సరాల నుండి నిర్మాణానికి నోచుకుని ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల ఆవేదనను పట్టించుకోని ప్రభుత్వాలు ఎందుకు అని ఆయన అన్నారు. బ్రిడ్జి నిర్మాణ సమస్య ముందుకు వెళ్లకపోవడంతో కొంతమంది యువకులతో కలిసి ఏర్పాటు చేసిన సందర్భంగా కొంతమంది నాయకులు అవగాహన లేని నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ మేము కార్యచరణ మొదలు పెట్టగానే తూ తూ మంత్రంగా బ్రిడ్జి పనులు చేపడుతున్నారు. ప్రజలకు ఎన్ని రోజులు భ్రమలో పెడతారు. ప్రజలు తిరగబడితే ప్రజలు కన్నెరా చేస్తే మీరు ఎక్కడ పోతారో ప్రతి ఒక్కరికి తెలుసు. ఇప్పటికైనా అహం వీడి ప్రభుత్వం ద్వారా తక్షణమే కాంట్రాక్ట్ గారికి డబ్బులు విడుదల చేయించి బ్రిడ్జి పనులు పూర్తి చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు.
రేపు మల్లొకసారి జేఏసీ సమావేశం ఏర్పాటు చేసుకొని బ్రిడ్జి పనులు పూర్తయి వరకు రిలే నిరాహార దీక్షలు చేస్తామని ప్రకటించారు. అదేవిధంగా బ్రిడ్జ్ నిర్మాణంలో స్థలాలు ఇల్లు కొలుపుతున్న వారికి ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన అన్నారు. మా పిలుపు అందుకొని ఇంత తక్కువ సమయంలో పెద్ద మొత్తంలో పార్టీలకు అతీతంగా మా ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ సభ్యులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

జయభేరి, మేడిపల్లి :



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ సాయిబాబా టెంపుల్ దగ్గర చిలుముల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీ సాయి మహదేవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కొంతమంది దాతల సహాయంతో నిర్మించినటువంటి శ్రీ సాయి మహదేవ్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, దర్గా దయాకర్ రెడ్డి, కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, అనంత్ రెడ్డి, మద్ది యుగంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బండారి రవీందర్, శ్రీధర్ రెడ్డి, యాసారం మహేష్, బోడిగె కృష్ణ, కుర్ర శ్రీకాంత్ గౌడ్, పెంటయ్య గౌడ్, కో ఆప్షన్ సభ్యులు బోడిగె రాందాస్, మేడిపల్లి వీర ఆంజనేయ స్వామీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పవన్, సాయి మహదేవ్ కాలనీ అధ్యక్షులు శాంతకుమార్, రమేస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు శ్రీలత బద్రునాయక్, దుర్గ, కాలనీ వాసులు, శ్రీ సాయి మహదేవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## దృష్టికి వచ్చిన సమస్యలను తప్పకుండా కృషి చేస్తా...

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, ఉప్పల్ :

తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని తిరుమల మిలీనియం ఫేస్ 2నీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. అక్కడ నెల కొన్న ప్రధాన సమస్యలు రోడ్డు స్టేట్ లైట్స్, డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇండస్ట్రియల్ వారితో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, తిరుమల మిలీనియం ఫేస్ 2 సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో HMDA నిధులతో చేపట్టిన పీర్జాదిగూడ నుండి పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనులను మేయర్ అమర్ సింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడిగే కృష్ణ, యసారం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జయభేరి, మేడిపల్లి

## విద్యుత్ సమస్యలపై వినతి పత్రాలను

- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



జయభేరి, ఘట్కేసర్ :

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో పాల్గొని పోచారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలలోని విద్యుత్ సమస్యలపై వినతి పత్రాలను అందజేసిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యుత్ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించి వినియోగదారుల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోచారం మున్సిపల్ పరిధిలోని పోచారం అన్నానగర్, అన్నోజిగూడలోని లక్ష్మీ నరసింహ కాలనీ, సూర్య నగర్, సాయి నగర్ సత్య సాయినగర్ కాలనీ, ప్రకాష్ రావు నగర్, కాలనీలలో సింగల్ ఫేజ్ లైన్ 3 ఫేజ్ లైన్ చేయాలనీ పోల్ టూ పోల్ గ్యాపు ఉండడం వల్ల లూజ్ వైర్లు ఉన్నాయి. కావునా అదనపు పోల్స్ వేయాలని విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో AD విజయ్ కుమార్, నరపల్లీ విద్యుత్ AE ప్రదీప్, ఘట్కేసార్ విద్యుత్ AE బలరాం నాయక్ విద్యుత్ అధికారులు హేమంత్, నర్సయ్య, నాయకులు నల్లావెల్లి మురళీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అభిరుచి హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సింగిరెడ్డి పద్మా రెడ్డి



జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో నూతనముగా ఏర్పాటుచేసిన "అభిరుచి హోటల్"ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి. ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకు అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఈ ప్రారంభోత్సవంలో పాల్గొని హోటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యమకారుల గర్జన సభ

జయభేరి, హనుమకొండ :

తెలంగాణ ఉద్యమకారుల JAC ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన "ఉద్యమకారుల గర్జన సభ"లో ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రస్తావిస్తూ, ఉద్యమకారులు ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన రాష్ట్రాన్ని న్యాయబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారులు అన్నివిధాలా కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పౌర సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## పుస్తే మట్టెలు అందజేతా...

■ ఆర్బిపి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ రవికంటి చంద్ర శేఖర్

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 03 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం అభయ హస్తం మిత్ర బృందం సభ్యుడు నంగునూరి విజయ్ కుమారుడు అవినాష్ పుట్టిన రోజు సందర్భంగా ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్,ఆర్ బి పి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ రావికంటి రావికంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గుండన్నపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి కిష్టయ్య దంపతుల కూతురు ఐశ్వర్య వివాహానికి పూస్తే మట్టెలు, చీర,గాజులు, అందజేశారు.అనంతరం రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని సమాజానికి నా వంతు సేవ చేయాలని ఉద్దేశంతో మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆర్బిపి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టలు అందజేయడం జరుగుతుందని ఇప్పటికి 88 మంది నవవధువులకు పుస్తె మట్టలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, లయన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్,లయన్ నేతి శ్రీనివాస్ , లయన్ దొంతుల సత్యనారాయణ, నంగునూరి విజయ్, తదితరులు పాల్గొన్నారు

## మెస్ చార్జీల పెంపు పట్ల హర్షం

■ బీసీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 03 :**

గురుకుల పాఠశాలలు హాస్టల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జిల పెంపు పై బీసీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీసీ జిల్లా ఆఫీసులో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గార్ల కు బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ బిసి మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల 50 వేల మంది విద్యార్థులు ఈ పెంపుదల పట్ల ప్రయోజనం పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు అకారం రాజు యాదవ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు కొమ్ము రాజు, టౌన్ కార్యదర్శి ప్రవీణ్, తిరుపతి, మహేష్,రాజు కార్యక్రమంలో పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

■ విద్యుత్ శాఖ గజ్వేల్ డిఈ భాను ప్రకాష్



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 03 :**

విద్యుత్ వినియోగదారులకు సమస్యల పరిష్కారానికి, మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ పనిచేస్తుందని విద్యుత్ శాఖ గజ్వేల్ డిఈ భాను ప్రకాష్ అన్నారు. గజ్వేల్ డివిజన్ కార్యాలయంతో పాటు, గజ్వేల్ సబ్ డివిజన్, ములుగు సబ్ డివిజన్ కార్యాలయాలలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ సరఫరాలో సమస్యల పై వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, గజ్వేల్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వినియోదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యల ఫిర్యాదు చేసిన తక్షణమే సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏడీ జగదీశ్ ఆర్య, ములుగు ఏడీ జి శ్రీనివాస్, తుక్కాపూర్ ఏడీ N. శ్రీనివాస్, గజ్వేల్ ఏఈ మారుతి, డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

■ తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 03 :**

పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్కోర్స్ పోలీసులు దాడి చేయగా 9 మందిని అదుపులోకి తీసుకున్న ఘటన మినాజిపేట్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వర్గల్ మండలం మినాజీపేట గ్రామ శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట ట్రాన్స్పోర్ట్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొనగా ఒకరు పరారీ లో ఉండగా వారి వద్ద నుండి రూ 31,919 మరియు 9 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్కోర్స్ అధికారులు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైనా పేకాట, జూదం మరేఇతర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే 8712667445, 8712667446, 8712667447 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యేయంగా ఉంచడం జరుగుతుందని వారు తెలిపారు

# కార్పొరేట్ విద్యకు కొమ్ము కాసిన కెసిఆర్..!

■ పేదలకు ప్రభుత్వ విద్యను దూరం చేసిన గత ప్రభుత్వం..

■ కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

■ డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో 7,65,700 మంది విద్యార్థులకు ప్రయోజనం

■ డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి




**జయభేరి, గజ్వేల్, నవంబర్ 03 :**

ప్రభుత్వ విద్యారంగాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేయగా, గురుకుల, ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు కనీసం కాస్మోటిక్ చార్జీలు గత ప్రభుత్వం పెంచలేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి గజ్వేల్ లోని బాలికల హాస్టల్లో (హబ్) రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతో సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవడంతో పేద విద్యార్థుల నుండి హర్షం వ్యక్తం అవుతున్నట్లు స్పష్టం చేశారు. కాగా డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో ఆదివారం గజ్వేల్ లోని బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేయడంతో పాటు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతానికి భిన్నంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేయగా, జీర్ణించుకోలేని కేటీఆర్, హరీష్ రావు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వ రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న 7,65, 700 ప్రయోజనం కలిగిందని, ఈ జీవో విడుదల చేయడంతో పాటు వెంటనే వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో పేద విద్యార్థుల నుండి సంతోషం వ్యక్తం అవుతున్నట్లు తెలిపారు. కాగా డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు 7వ తరగతి వరకు రూ 950 నుండి రూ.1330కి పెంచినట్లు తెలిపారు. అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు డైట్ ఛార్జీలను రూ 1,500 నుంచి రూ.2,100కు పెంచినట్లు స్పష్టం చేశారు.
దీంతో పాటు 3 నుంచి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.55గా ఉన్న కాస్మోటిక్ ఛార్జీలను రూ.175కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం నిర్ణయం తీసుకుందని అన్నారు. 8 నుంచి 10వ తరగతి వరకు కాస్మోటిక్ ఛార్జీలలను రూ.75 నుంచి రూ.275కి పెంచారు. వేద విద్యార్థుల తరుపున ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, వార్డెన్స్ లక్ష్మి స్వప్న, జగదేపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నర్సింహారెడ్డి, వహీద్ యాదయ్య, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు ఎంసెట్ రాజు, నాయకులు సికిందర్ రెడ్డి, నక్క రాములు, జహీర్, సుభాష్ చంద్రబోస్, నగునూరి సత్యనారాయణ, శివారెడ్డి, అజ్గర్, రమేష్ గౌడ్, శివులు, కొడకల బాలు, డప్పు గణేష్, దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వానికి సీసీఐకి సంబంధం ఉందా..?

■ రాజకీయ నిరుద్యోగిగా మారిన గజ్వేల్ బిఆర్ఎస్ నాయకుడు

■ దళారీ వ్యవస్థను ప్రోత్సహించిన గత ప్రభుత్వం.

■ కెసిఆర్ బండారం బయటపెడతమన్న ఓవైసీకి జవాబు చెప్పండి



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 03 :**


గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీలో పిచ్చోళ్ళ రాజ్యం నడుస్తోందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వహీద్, నరసింహారెడ్డిలతో కలిసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మీడియా సమావేశం లో ఆరోపించారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సిసిఐకి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం ఉందా అని నిలదీశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొన్ని రాష్ట్రాలలో మాత్రమే పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, రాష్ట్రంలో కాంగ్రెస్ కు ఆ పాపాన్ని అంటగడుతూ మాట్లాడడం సిగ్గుచేటని నిలదీశారు.
అయితే ఇప్పటికే సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగో తేదీ వరకు రాష్ట్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేయగా, వారు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. అంతేకాకుండా పత్తిలో తేమశాతాన్ని సడలించాలని ఇప్పటికే సీసీఐ దృష్టికి తేగా, పరిశీలిస్తామన్న హామీని గుర్తు చేశారు. రాష్ట్రంలో మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టిపోయడమే ప్రతాప్ రెడ్డి లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలు అవసరమైన ప్రతి చోట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదాతలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.
రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి ఎక్కడిది కనీస మద్దతు ధర అడిగినందుకు ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన మీరా మాట్లాడేది, వరి వేస్తే సహించేది లేదు అని బెదిరించిన సిద్దిపేట కలెక్టరును ఎమ్మెల్సీ చేసిన మీరు రైతుల గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు పలుకుతున్నట్లువుంది. అయితే నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బాధ్యతలు చదువుకున్న వ్యక్తికి అప్పగిస్తే ఆ పార్టీ మనుగడ ఉంటుందని, ఇప్పటికే ఆ పార్టీకి 60 వేల మెజార్టీ నుండి 20 వేలకు వచ్చినట్లు గుర్తు చేశారు.
అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ బండారాన్ని బయటపెడతానని ఓవైసీ ప్రకటనకు ముందు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీకి మిత్రపక్షంగా వ్యవహరించిన ఎంఐఎం పార్టీ వద్ద కేసీఆర్ ప్రభుత్వ అక్రమాల చిట్టా ఉండగా, వారి అవినీతి అక్రమాలను ఎంఐఎం బహిర్గతం చేయాలని తెలిపారు. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాల్లో రైతులు, ప్రజలు కనిపించడం లేదని గుర్తు చేస్తూ, కనీసం వారి ప్రెస్ మీట్లో కూడా పట్టుమని పది మంది కనిపించరని వివరించారు.



## కేవీపీ, ఉండవల్లిలు మౌనమేనా

**జయభేరి, రాజమండ్రి, నవంబర్ 3:**


వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం ఆస్తుల వివాదంలో రోడ్డుకెక్కింది. ఇంటా, బయటా ఆ వివాదం ప్రతి రోజూ ఏదో ఒక రూపంలో ప్రజల నోళ్లలో నానుతుంది. వారిని వీరు విమర్శించుకోవడం, వీరిపై వారు బురద చల్లుకోవడం కామన్ అయిపోయింది. ఈ పరిస్థితుల్లో వైఎస్ అభిమానుల్లో కొంత అసహనం, ఇబ్బంది కలుగుతున్నాయి. వైఎస్ కుటుంబం కూడా చీలిపోయినట్లే కనిపిస్తుంది. వైఎస్ షర్మిల, విజయమ్మ ఒకవైపు మిగిలిన కుటుంబం మరొక వైపు ఉన్నట్లు కనపడుతుంది. జగన్ కు అనుకూలంగా ఇప్పటికే బాబాయి వైవీ సుబ్బారెడ్డి రంగంలోకి దిగారు. కానీ అటు వైపు షర్మిల ఒక్కరే ఒంటరి పోరాటం చేస్తున్నారు. అయితే ఈ పరిస్థితుల్లో ఇద్దరు నోరు విప్పాలంటూ వైఎస్ అభిమానులు కోరుకుంటున్నారు. ఇద్దరి మధ్య రాజీ కూడా చేయగల శక్తి, సామర్థ్యం వారిద్దరికి మాత్రమే ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ గత కొద్ది రోజులుగా ఆస్తుల వివాదం రచ్చ కెక్కుతున్నా వారు మాత్రం పెదవి విప్పడం లేదు. వారిద్దరూ వైఎస్ ఆత్మ ఒకరు. మరొకరు రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులు మరొకరు. వైఎస్ ఆత్మగా చెప్పుకునే కేవీపీ రామచంద్రరావు, వైఎస్ కు అత్యంత సన్నిహితుడైన ఉండవల్లి అరుణ్ కుమార్‌లు ఈ వివాదంలో తలదూర్చలేదు. కుటుంబ గొడవలని దూరంగా ఉన్నారా? లేక ఆస్తుల గొడవ మనకెందుకులేనన్న ధోరణితో ఉన్నారో కానీ వారిద్దరూ మాట్లాడటం లేదు. వైఎస్ ఆత్మబంధువుగా చెప్పుకునే కేవీపీ రామచంద్రరావుకు ఆయన ఆస్తుల విషయం కూడా పూసగుచ్చినట్లు తెలుసు. వైఎస్ కుటుంబంలో జరిగే అణువణువూ ఆయనకు తెలిసి జరిగిందే. చదువుకున్న నాటి నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావులు ఇద్దరూ స్నేహితులు కావడంతో ఒకరి విషయాలు మరొకరు పంచుకునేవారు. వివాహాలు అయిన తర్వాత కూడా ఆ స్నేహబంధం ఎంతగా కొనసాగిందో.. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా అదే తరహా పరిస్థితి ఉందన్నది ప్రతి ఒక్కరికీ తెలుసు. వైఎస్ మరణం తర్వాత కేవీపీ ఒక పుస్తకం కూడా రాశారు. ఆ పుస్తకంలో వైఎస్ వ్యక్తిగత విషయాలను కూడా ప్రస్తావించారు. ఆయన బలాబలహీనతలు ఆయనకు క్షుణ్ణంగా తెలుసు. అలాంటి కేవీపీ రామచంద్రరావు ఇప్పుడు మౌనంగా ఉండటం మంచిది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆయన బయటకు వచ్చి వైఎస్ నాడు ఏమనుకునేవారో చెప్పగలగాలి. మరొకరు ఉండవల్లి అరుణ్ కుమార్. న్యాయవాది వృత్తిలో ఉన్నా రాజకీయాల్లో వైఎస్ కు అత్యంత సన్నిహితుడు. వైఎస్ గురించి పూర్తిగా అవగాహన ఉంది. అలాగే వైఎస్ జగన్, షర్మిల కూడా ఆయనను కలసి గతంలో చర్చించారు. అలాంటి సమయంలో ఉండవల్లి లీగల్ బుర్ర అయినా కాస్త పదును పెట్టి ఈ గోల సర్దుబాటు చేసే ప్రయత్నంచేయాల్సి ఉంటుంది. కానీ జగన్ వ్యక్తిగతం తెలుసు. షర్మిల మనస్తత్వం తెలుసు. అందుకే పెద్దరికం వహించి రచ్చ మరింత ముదరకముందే నోరు విప్పాలన్న డిమాండ్ వైఎస్ అభిమానుల నుంచి వినిపిస్తుంది. అప్పుడే ఆస్తుల వివాదానికి కొంత వరకూ కామా పడుతుంది. లేదంటే ఇది నడుస్తూనే ఉంటుంది. లేదు..లేదు.. నడుపుతూనే ఉంటారు.



## గ్రామీణ ప్రాంతాలకు విస్తరించనున్న ఆర్చరీ క్రీడ

■ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజుకు సన్మానం

■ ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 03 :**

సంపన్న వర్గాలకే పరిమితమైన ఆర్చరీ( విలువిద్య) క్రీడ రాష్ట్ర స్థాయి అధ్యక్ష బాధ్యతలు ప్రముఖ న్యాయవాది, టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజుకు దక్కడం గజ్వేల్ కే గర్వకారణమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త స్పష్టం చేశారు. ఆదివారం గజ్వేల్ లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో వారు ప్రసంగించారు. ప్రధాన క్రీడలలో ఆర్చరీ క్రీడ ఒకటి కాగా, పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ క్రీడ గ్రామీణ స్థాయికి విస్తరింపచేయాలని ఆకాంక్షించారు. ప్రాచీన యుగంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన విలువిద్య క్రీడ కాలక్రమేనా అంతరించిపోగా, ఈ క్రీడకు సాంకేతికత జోడించడంతో రాజవంశీకులు, ఉన్నత వర్గాలు, ధనికులు, సంపన్న వర్గాలకు పరిమితమైందని అన్నారు. అయితే విస్తృత సామాజిక సేవలు, ప్రజా కళలు పోషిస్తూవన్నెతెస్తున్న సామాన్య వ్యక్తి రాజుకు ఈ ఉన్నత పదవి దక్కడం హర్షనీయమని, ఆయన నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలకు ఈ క్రీడ విస్తరిస్తుందనే నమ్మకం ఉన్నట్లు తెలిపారు. కొడితే కుంభస్థలాన్ని కొట్టాలనే పట్టుదలతో ఉన్నత పదవి సాధించగా, గ్రామీణ ప్రాంత ఆర్చరీ క్రీడాకారులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని చెప్పారు. అలాగే పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందని ద్రాక్షగా ఉన్న న్యాయాన్ని హైకోర్టు అడ్వకేట్ గా తన సలహాలతో బడుగుల దరి చేర్చినట్లు కొనియాడారు.
అనంతరం రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ చైర్మన్ గా ఎన్నికైన తలకొక్కుల రాజు మాట్లాడుతూ... గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ గజ్వేల్ లో మొట్టమొదటగా ఆర్చరీ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ప్రపంచ స్థాయిలో ఆర్చరీ క్రీడకు అత్యంత ప్రాధాన్యత ఉండగా, ఒలింపిక్ క్రీడల్లో దీపిక కుమారి, లింభారాం వంటి క్రీడాకారులు ప్రతిభ చాటుతూ దేశానికి మంచి పేరు చేస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా 50 ఏళ్లకు సరిపడా ఆర్థిక వనరులు సమకూర్చి టీవైఆర్ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయగా, రాష్ట్ర ఆర్చరీ అధ్యక్ష పదవి దక్కడం మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు. విద్యలో క్రీడలు భాగం కావాలని, తద్వారా ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో క్రీడా రిజర్వేషన్ దక్కించుకోవచ్చని అన్నారు. అయితే గజ్వేల్ ప్రాంత క్రీడాకారులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అద్భుత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత మాస్టార్జి తాను రచించిన పాట చదివి వినిపించగా, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు వంటేరు గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య గుప్త, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బొగ్గుల చందు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ గుప్త, ఐఎంఏ నాయకులు డాక్టర్ లింగం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి, పద్మశాలి సంఘ అధ్యక్షులు రాజారాం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘ నేత సత్యనారాయణ, పద్మశాలి యువజన విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నిర్వాహకులు రమణాకర్ పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసమే కుల గణన

■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

జయభేరి, పరకాల, నవంబర్ 3:




కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల గణన చేపడుతున్నది అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసమేనని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరులోని జి ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, గణన సర్వేపై అవగాహన కల్పిస్తూ కార్యకర్తలను చైతన్యం చేశారు. అంతేకాకుండా దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో తీసుకోని విధంగా తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి కులగణన కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ఈ నెల 6 నుండి 16 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ పేదల, బడుగుల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని అన్నారు. సమగ్ర కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి వచ్చిన ఎన్యుమరేటర్ లకు సహకరించాలని అన్నారు. పరకాల నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకోవాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తన మార్క్ చూపించుకోవాలనే తపన తప్ప నాకు ఏ స్వార్థము లేదు అని అన్నారు.

శాసన సభ్యులుగా గెలిచినప్పటి నుండి పరకాల నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో పనిచేస్తున్నాను. గత శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మానవతా దృక్పథంతో ఇవ్వాల్సిన సిఎంఆర్ఎఫ్ లో కూడా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడడం సిగ్గు చేటు అన్నారు. ఎన్నికల ముందు హడావుడిగా నిధులు లేకపోయినా పనులు మంజూరి చేసినట్టు శంకుస్థాపనలు చేసి ప్రజలను మోసం చేసారు అని తెలిపారు.

సిఆర్ఆర్ క్రింద 30 కోట్ల 20 లక్షల రూపాయలు, ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద 31 కోట్ల 31 లక్షల రూపాయలు, ఎస్ సి సబప్లాన్ క్రింద 11 కోట్ల 25 లక్షల రూపాయలు, ఎస్ టీ సబప్లాన్ క్రింద 6 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి పనుల మంజూరికి ప్రతిపాదనలు పంపివ్వడం జరిగిందన్నారు.

సిఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు 932 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 89 లక్షల 64 వేల 500 రూపాయలు చెక్కులను, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 952 మంది లబ్ధిదారులకు 9 కోట్ల 53 లక్షల 10వేల 432 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించుటకు వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్ మేళాను అతి త్వరలో చేపట్టబోవుచున్నాము అని తెలిపారు.



## అంతిమయాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

జయభేరి, పరకాల, నవంబర్ 3:

పరకాల పట్టణం లోని మాధురి ఫ్యాన్సీ క్లాత్ స్టోర్స్ యజమాని ఎల్లంకి వీరేష్ సతీమణి కీ.,శే., ఎల్లంకి శోభారాణి ఆదివారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ. అంతిమయాత్రలో రామకృష్ణ తో పాటుగా కాంగ్రెస్ నాయకులు బండి శ్రీధర్ పాల్గొన్నారు.

## పల్లె పండగ పనులను పరిశీలించిన మండల ఇంచార్జి పంచకర్ల ప్రసాద్



జయభేరి, పరవాడ:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమం లో బాగంగా పరవాడ మండలంలో పెదముషిడివాడ గ్రామం మార్కండేయ నగర్ కాలనీ లో సిమెంట్ రోడ్డు ను పరవాడ మండల ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్ చేతుల మీదుగా పనులు ప్రారంభించి ఆ పనులలో నాణ్యతను కూటమి నాయకులుతో పాటు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ జన సేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, పంచకర్ల మణికంఠ, బలిరెడ్డి అప్పారావు, కరణం నరసింగరావు, బోండా అచ్చిబాబు, మాణిక్యం (వార్డ్ మెంబెర్), దాలిబోయిన దేముడు, ఆగరపు మల్లేశ్వర రావు మరియు కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.



## బస్ ఆన్ కాంట్రాక్ట్ చార్జీల తగ్గింపు

జయభేరి, దేవరకొండ :

అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించినట్టు దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పల్లె వెలుగు కిలోమీటర్లకు 11 రూ.,ఎక్స్ ప్రెస్ 7 రూ, డీలక్స్ 8 రూ, సూపర్ లగ్జరీ 6రూ మేర తగ్గించినట్లు పేర్కొన్నారు. శబరిమలకు, శుభ ముహూర్తాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులను తీసుకొని క్షేమంగా గమ్యాలకు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా కార్తీకమాసంలో ప్రతి సోమ వారం ఒకేరోజు పంచారామ దర్శనాల కొరకు ప్రతి ఆదివారం రాత్రి దేవరకొండ డిపో నుంచి ఏర్పాటుచేసిన ప్రత్యేక డీలక్స్ బస్సులు సద్వినియోగం చేసుకోవాలని భక్తులను కోరారు. అదేవిధంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరిప్రదక్షిణ కొరకు నవంబర్ 13 నాడు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి, 14తేదిన కాణిపాక దర్శనం మరియు వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శించుకుని, 15వతేదిన అరుణాచల గిరిప్రదక్షిణ దర్శనం పూర్తి చేసుకుని 16న ఉదయం దేవరకొండ డిపో కు చేరుకుంటుందని తెలిపారు. టికెట్టు ఛార్జి, మరిన్ని వివరాలకు 7382833031, 9666599890, 8790155040, 9848847419, 9959787725 లను సంప్రదించగలరు.

## మత్స్యకారులకు ఎన్టీపీసి, ఫార్మసిటీలో ఉపాధి

■ కల్పించాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం

జయభేరి, పరవాడ :



అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం పరవాడలో ప్రధాన రహదారులు మరమ్మత్తులు పనులు గురించి శంకుస్థాపనకు వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని బిజెపి మత్స్యకార నాయకులు ముత్యాలమ్మపాలెం మోస రామ కృష్ణ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో శాశ్వత ఉద్యోగాలను దశల వారీగా కల్పిస్తామని చెప్పిన కంపెనీ యాజమాన్యాలు నేటికీ అమలకు నోచుకోలేదు మత్స్యకారులకు చేపల వేట సాగక పూట గడవక పస్తులు ఉండే పరిస్థితి. ఈ ఫార్మా కంపెనీ వ్యర్థాలను పైప్లైన్ ద్వారా సముద్రంలో కలవడం అలాగే ఎన్టిపిసి ఫ్లై యాస్ బూడిదను ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి విడుదల చేయటం నిత్య ప్రక్రియగా మారిపోయింది. తద్వారా మత్స్య సంపద నాశనం అవుతుంది. పెద్ద ఎత్తున చేపలు మృత్యువాత పడడం, మత్స్యకారులు చేపలు దొరకకపోవడంతో కాళీ పడవలతో ఒడ్డుకు చేరుకోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడి పస్తులు ఉండే పరిస్థితులు నెలకొంటున్నాయని తద్వారా మత్స్యకారులు జీవనోపాధి పోయి సాంప్రదాయ మత్స్యకారుడు కనుమరుగయ్యే పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారని ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఈ ఉద్యోగ సమస్యను పరిష్కరిస్తామని చెప్తున్నారు కానీ అమల విషయంలో జాప్యం జరుగుతున్నది అని అన్నారు. దయచేసి మత్స్యకారులకు రావలసిన ఉద్యోగాలు ఇప్పించి మాకు తగు న్యాయం చేయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ను మోస రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయుకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు

జయభేరి, పరవాడ :

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పిఎస్ బోణంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో గత నెల స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా వుషు పోటీలలో ప్రతిభ కనబర్చిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు బి .విక్టర్ , రాహుల్ మిస్త్రీ , పి .అభినవ్ ,వి .సంజయ్, సి.చ్ .సహజ్, క్రిష్ దేవని , కోచ్ రమ్య లను శ్రీకాకుళం రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనచున్న సందర్భంగా సంస్కృతి గ్లోబల్ స్కూల్ సీఈఓ కె. నిశాంత్ అభినందనలు తెలిపారు.

## కౌన్సిలర్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు

■ వినియోగదారుల సమస్యలు అడిగి తెలుసుకున్న అధికారులు

జయభేరి, దేవరకొండ :




వివిధ సేవల కోసం వచ్చే విద్యుత్ వినియోగదారులతో మర్యాదపూర్వకంగా, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని దేవరకొండ విద్యుత్ శాఖ డిఈ విద్యాసాగర్, ఏడిఈ సైదులు అన్నారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సబ్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. వినియోగదారులకు ప్రత్యేక విద్యుత్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులు, కస్టమర్ సర్వీసు సెంటర్లలో పరిష్కారం కాని సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. పట్టణంలోని ముత్యాలమ్మ బజారులో ఉన్న స్మశాన వాటికలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, తమ కాలనీలో 12 స్తంభాలకు వీధి దీపాల కలెక్షన్ ఏర్పాటు చేయాలని స్థానిక కౌన్సిలర్ పున్నెబోయిన సైదులు అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. డబుల్ బెడ్ రూమ్ లకు ఇళ్లకు మీటర్లకు బిగించాలని లబ్ధిదారులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఈ విద్య సాగర్, ఏడిఈ సైదులు, ఏఈలు రాజేష్, దేవోజీ, కావ్య, ఇందు, వసంత, విద్యుత్ శాఖ సిబ్బంది పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గోర్ బోలి అని నమోదు చేయించుకోండి


■ సేవాలాల్ బంజారా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చందు నాయక్



జయభేరి, దేవరకొండ :

ఈ నెల 6 నుండి 26 తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల గణన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో భాగంగా అప్లికేషన్ ఫామ్ లో సీరియల్ నెంబర్ 10 లో మాతృభాష లంబాడి పక్కన గోర్ బోలి అని ప్రతి ఒక్కరు నమోదు చేయించుకోవాలి ఇలా మన కుటుంబంలో ప్రతి ఒక్కరు రాయించడం వలన గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చుటకు ఆస్కారం ఉంటుంది తద్వారా మాతృభాష గోర్ బోలికి అధికారికంగా గుర్తింపు వస్తుంది. ఆలోచించండి.. ఆచరించండి..

## ఎమ్మెల్యేకు గ్రామ సమస్యలు వివరించిన జనసైనికలు



జయభేరి, పరవాడ:

పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామానికి చెందిన జన సేన పార్టీ యువకులు పెందుర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి గ్రామంలో ఉన్న దీర్ఘ కాలాక సమస్యలు గురించి వివరించారు. వాటిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ గ్రామంలో ఉన్న సమస్యలు పై ప్రత్యేక దృష్టి సారించి వాటి పై త్వరగా పరిస్కర మార్గం చూపిస్తానని ఇకపై ఏ సమస్య వచ్చిన తనకు నేరుగా వచ్చి చెప్పుకోవచ్చని గ్రామ యువకలకు హామీ ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లు పథకం షెడ్యూల్ ఇదే.. లబ్ధిదారుల జాబితా ఎప్పుడంటే?

జయభేరి, హైదరాబాద్ :




తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మరో అప్డేట్ ఇచ్చింది. నవంబర్ 6 నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 20 లోపు లబ్ధిదారుల జాబితా విడుదల చేయనున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు చొప్పున లబ్ధిదారులకు కేటాయించనున్నారు. మొదటి విడతలో సొంత స్థలం ఉన్నవారికి, రెండో విడతలో స్థలం లేనివారికి స్థలమిచ్చి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయనున్నారు. మహిళల పేరుతో ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. మొత్తం 4 దశల్లో 5 లక్షల వరకు ఆర్థిక సాయం చేయనుంది. ఓ ప్రత్యేక యాప్ లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేయనున్నారు. గ్రామాలలో ఈ నెల 15 నుంచి 20వ తేదీ మధ్య గ్రామ సభల నిర్వహించి తద్వారా అర్హులైన వారిని గుర్తించి జాబితాలు ఖరారు చేయనున్నారు. మొత్తం 15 రోజుల్లోనే గ్రామ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగనుంది. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతోనే మంజూరు చేయనున్నారు. కనీసం 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఇల్లు నిర్మించుకునేలా ఉండాలని ప్రభుత్వం సూచించింది. గతంలో ఇందిరమ్మ ఇల్లు పొందిన వారికి ఈసారి కేటాయింపులు ఉండవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రానున్న 4 ఏళ్లలో 20 లక్షల ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అందిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని లబ్ధిదారులకు సమకూర్చుతామన్నారు.

## ఆటోను కారు ఢీకొట్టడంతో ముగ్గురు మహిళలు మృతి

జయభేరి, అమరావతి, నవంబర్ 3:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా నందవరం మండలంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ధర్మాపురం వద్ద ఆటోను కారు ఢీకొట్టడంతో ముగ్గురు మహిళలు ఘటనా స్థలంలోనే చనిపోయారు. ఈ ప్రమాదంలో రజియా అనే బాలిక తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు బేబీ(32), వీర నాగమ్మ(60), గౌరమ్మ(62)లుగా గుర్తించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదం ధాటికి కారు, ఆటో ఎగిరి రహదారి పక్కన పడ్డాయి.

# మూవీభేరి



## లేడీ కిల్లర్

జ్యోతి పూర్వాజ్ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న యాక్షన్ థ్రిల్లర్ 'కిల్లర్'. పూర్వాజ్ కీలక పాత్ర పోషిస్తూ, స్వీయదర్శకత్వంలో ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డిలతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది. ప్రమోషన్‌లో భాగంగా ఆదివారం ఈ సినిమాలోని జ్యోతి పూర్వాజ్ పాత్రను పరిచయం చేస్తూ మోషన్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఓ చేత్తో గొడ్డలి పట్టుకొని, మరో వైపు కూరగాయల సంచిని భుజాన తగిలించుకొని సీరియస్‌గా చూస్తున్న జ్యోతి పూర్వాజ్‌ని ఈ ఫస్ట్‌లుక్‌లో చూడొచ్చు. వెనుక అద్దంలో జ్యోతి పూర్వాజ్ ప్రతిబింబానికి బదులుగా గొడ్డలి పట్టుకున్న ఉమెన్ రోబో కని పిస్తుండటం ఈ పోస్టర్‌లో విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీశ్ బొమ్మిశెట్టి, సంగీతం: అషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం, నిర్మాణం: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్ఆర్, ఏయు అండ్ ఐ.

## లక్ష్మీరాయ్ త్రిపాత్రాభినయం

లక్ష్మీరాయ్ ప్రధాన పాత్రలో, గురుప్రసాద్ దర్శకత్వంలో రూపొందిన తమిళ చిత్రం 'ఝాన్సీ ఐపీఎస్'. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్ ఈ నెల 22న తెలుగులో విడుదల చేస్తున్నారు. తమిళంలో సూపర్‌హిట్ అయిన ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉందని, లక్ష్మీరాయ్ ఇందులో త్రిపాత్రాభినయం చేశారని, మాదక ద్రవ్యాలతో విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ ముఠా ఆటకట్టించే ఐపీఎస్ ఆఫీసర్‌గా, గ్రామాల్లో రౌడీల ఆగడాలకు అడ్డుకట్ట వేసే ఉగ్రనారిగా, కుర్రకారుని ఉర్రూతలూగించే అందాలరాశిగా లక్ష్మీరాయ్ నట విశ్వరూపాన్ని ఇందులో చూస్తారని ప్రతాని రామకృష్ణగౌడ్ చెప్పారు. ఇంకా నటి ఆక్సాఖాన్, నటుడు జె.వి.ఆర్ కూడా మాట్లాడారు.





## 'ఇంద్ర'ను తలపించేలా?

రామ్‌చరణ్ 'గేమ్‌చేంజర్' జనవరి 10న సంక్రాంతి కానుకగా విడుదలవుతున్న విషయం తెలిసిందే. దర్శకుడు శంకర్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ ఇంట్రడక్షన్ ఫైట్ గురించి ఫిల్మ్ సర్కిల్స్‌లో ఆసక్తికరమైన చర్చ నడుస్తుంది. ఈ ఒక్క ఎపిసోడ్ కోసమే నిర్మాత దిల్‌రాజు కోట్లు ఖర్చు చేశారని ఇన్‌సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ట్రైన్‌లో వస్తున్న రామ్‌చరణ్‌ని రౌడీలు అటకాయించడంతో ఈ ఫైట్ మొదలవుతుందట. రైలు పట్టాలపై జరిగే ఈ భారీ ఫైట్లో వందల సంఖ్యలో ఫైటర్లు పాల్గొన్నారని, సన్నివేశం డిమాండ్ మేరకు హెలికాప్టర్‌ని కూడా వాడారని సమాచారం. కథలో చాలా కీలకమైన ఎపిసోడ్ ఇదని ఇన్‌సైడ్ టాక్. చిరంజీవి 'ఇంద్ర' హెలికాప్టర్ ఫైట్‌ని గుర్తు చేసేలా ఈ ఫైట్ ఉంటుందని తెలుస్తున్నది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.

## గీత రచయితగా రికార్డ్



గీతరచయిత అనంతశ్రీరామ్ బెస్ట్ లిరిక్ రైటర్‌గా ఐఫా అవార్డును దక్కించుకున్నారు. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ముఖ్య తారలుగా సాయిరాజేశ్ దర్శకత్వంలో ఎస్‌కేఎన్ నిర్మించిన 'బేబీ'(2023) చిత్రం కోసం అనంతశ్రీరామ్ రాసిన 'ఓ రెండు మేఘాలిలా..' పాటకు ఈ అవార్డు లభించింది. దీంతో 'బేబీ' సినిమాకు బెస్ట్ లిరిక్ రైటర్‌గా అన్ని మేజర్ సంస్థల అవార్డ్స్‌నూ అనంతశ్రీరామ్ అందుకున్నట్టయ్యిందని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా అనంతశ్రీరామ్‌ని అభినందిస్తూ 'బేబీ' టీమ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రేక్షకుల రివార్డులతోపాటు ప్రతిష్టాత్మక అవార్డులు కూడా 'బేబీ'ని వరిస్తున్నాయంటే.. ఈ ఘనత ఈ ప్రేమకథను హృద్యంగా తెరకెక్కించిన దర్శకుడు సాయిరాజేష్‌కే దక్కుతుందని నిర్మాత కొనియాడారు. సాయిరాజేశ్ దర్శకత్వంలో ఈ సినిమా హిందీలోనూ రీమేక్ అవుతున్న విషయం తెలిసిందే.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com